లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

అలంపూర్, ఏప్రిల్ 7: మండలంలోని కాశీపురం గ్రామానికి చెందిన వీరాచారికి రూ. 60వేల చెక్కును సోమవారం ఎమ్మెల్యే విజయుడు అందజేశారు. అనంతరం నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అడ్రస్ లేని జూరాల నీరు

- ఎమ్మెల్యే విడుదల చేస్తారని కాంగ్రెస్ ప్రచారం

పెబ్బేరు వద్ద నీటి జాడ లేని జూరాల కాల్వ

పెబ్బేరు, ఏప్రిల్ 7 : జూరాల ఆయకట్టుకు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి నీళ్లు విడుదల చేస్తారంటూ ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక సోషల్ మీడియాలో చేసిన ప్రచారం నీటి మూటలే అయింది. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువ పరిధిలో వేసిన వరి పంటలకు సాగు నీరు అందక రైతులు అవస్థలు పడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికార పార్టీ నాయకులు కొందరు పెబ్బేరు మండలం వాట్సప్ గ్రూపుల్లో ఎమ్మెల్యే ఈ విషయాన్ని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారని.. రైతుల బాధను అర్థం చేసుకున్న ఆయన ప్రభుత్వంతో మాట్లాడారని.. ఆదివారం ఉదయం 10 గంటలకు రామన్‌పాడు డ్యాం నుంచి జూరాల కాలువలకు నీటిని వదలడం జరుగుతుందని ప్రచారం చేశారు. అదేరోజు ఎమ్మెల్యే మేఘారెడ్డి పెబ్బేరు మండలం యాపర్ల, అయ్యవారిపల్లె, శాఖాపురం గ్రామాల్లో పర్యటించినప్పటికీ నీటి విడుదల విషయం ఊసెత్తలేదు. చివరికి సోమవారం రాత్రి వరకు కూడా జూరాల కాలువల్లో నీటి జాడే కనిపించకపోవడంతో రైతులు తమ పంటల పరిస్థితి ఏంటని స్థానిక కాంగ్రెస్ నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రూ.985 కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 7: రూ.985 కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్‌ను నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదుల రిజర్వాయర్ నుంచి లింక్ కెనాల్ ఏర్పాటు చేసి త్వరలో నియోజకవర్గానికి సాగు, తాగునీరు అందించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా రూ.10 వేల కోట్లతో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పన కోసం రుణ సదుపాయం కల్పించనున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని మండలాల్లో 30 పడకల దవాఖానాలు నిర్మించనున్నట్లు చెప్పారు. త్వరలోనే మహిళల భాగస్వామ్యంతో 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటేడ్ ఎడ్యుకేషనల్ హబ్‌లతో పాటు మండలానికో అధునాత పాఠశాలలను నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు, అధికారులు ఉన్నారు.

పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా చిలుకూరు శ్రీనివాసులు

ఎన్నికైన అధ్యక్షుడిని సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

అలంపూర్, ఏప్రిల్ 7: పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా చిలుకూరు శ్రీనివాసులు ఎన్నికైనట్లు ప్రధాన కార్యదర్శి కేకే సత్యం సోమవారం ప్రకటనలో తెలిపారు. పట్టణంలో వాసవి సత్రంలో ఎన్నిక నిర్వహించారు. కోశాధికారిగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా నాగరాజు, శ్రీధర్, వేముల కృష్ణమూర్తి, విశ్వం, జాయింట్ సెక్రటరీగా వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, చిన్మయానంద, గౌరవ సలహాదారులుగా బాలస్వామి, వేణుగోపాల్ తదితరులు ఎన్నికయ్యారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SPOKEN ENGLISH
★ **Spoken English** for VIPS at Home (Political Leaders / Officers / Business persons) కేవలం 15 రోజుల్లోనే (రోజు 2 గంటలు) మీ ఇంటికే వచ్చిఈజీగా ఇంగ్లీష్‌లో ఎలా మాట్లాడాలో నేర్పించబడును. Training by A.Venkat Reddy, AVR Institute of Spoken English. **Cell No.8187041458.**
NT-MBNR

అర్జెంటుగా కావలెను
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

- కలెక్టర్ సంతోష్

ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

గద్వాల, ఏప్రిల్ 7 : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 37 ఫిర్యాదులు అందాయని కలెక్టర్ చెప్పారు. వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులపై అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించొద్దని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు పంపుతామని వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను అయిజకు తరలించాలి

అయిజ, ఏప్రిల్ 7 : తెలంగాణ సోషల్ వేల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ మంజూరు చేసిన అయిజ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఎర్రవల్లి చౌరస్తాలో ఏర్పాటు చేశారని ఈ పాఠశాలను తిరిగి అయిజ పట్టణంలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష కమిటీ నాయకులు కలెక్టర్ సంతోష్‌ను కోరారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతి మండలానికి టీఎస్‌డబ్ల్యూఈఐఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ, బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలను మంజూరు చేసిందని, వసతులు కలిగిన ప్రైవేట్ భవనాలు అందుబాటులో లేకపోవడంతో ఎర్రవల్లి చౌరస్తాకు తరలించారని పేర్కొన్నారు. అయిజ పట్టణంలో వసతులు కలిగిన ఎన్నో భవనాలు అందుబాటులో ఉన్నాయని, ఈ భవనాలను పరిశీలించి, ఎర్రవల్లిలోని ఎస్సీ గురుకుల పాఠశాలను అయిజలో ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే ఎంపిక చేసిన స్థలంలో కొత్త భవనం నిర్మించి శాశ్వత భవనం అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే 2025 – 26 విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ ఎస్సీ, బీసీ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాలను ఏర్పాటు చేయాలి కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో నాగర్‌దొడ్డి వెంకట్రాములు, తాహేర్, ఆంజనేయులు, కుర్వ పల్లయ్య, వీరయ్య శెట్టి, మారెప్ప, కృష్ణ, రాజు, కొండ పాల్గొన్నారు.

నాసిరకంగా..సీసీ రోడ్ల నిర్మాణం

గట్టు, ఏప్రిల్ 7 : మండలంలోని గట్టు, మాచర్ల, ఇందువాసి, మల్లంపల్లి, రాయాపురం, అంతంపల్లి, చాగదోణ, బోయలగూడెం, ముచ్చోనిపల్లి, గొర్లఖాన్‌దొడ్డిల్లో ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్లను నా సిరకంగా నిర్మించారని అంతంపల్లి ఆంజనేయులు, చిన్నోనిపల్లి ఆంజనేయులు కలెక్టర్‌కు ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులకు స్థానిక కూలీలను వినియోగించకుండా మిషన్‌లను వినియోగిస్తున్నారన్నారు. పనులపై ఆజమాయిషీ కరువైందని, అధికారులు కాంట్రాక్టర్లు చెప్పినట్లు వింటున్నారన్నారు. ఈ పనులను విజిలెన్స్ ద్వారా విచారణ చేయించాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 7 : ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, యాదయ్య, ఆర్డీవో సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదుల ను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించా రు. ప్రజావాణిలో మొత్తం 30 ఫిర్యాదులు వచ్చినట్లు చెప్పారు.

తాసీల్దార్లు రేషన్ షాపులను తనిఖీ చేయాలి

జిల్లాలోని అన్ని మండలాల తాసీల్దార్లు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీపై పర్యవేక్షణ ఉంచాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఎక్కడా దొడ్డు బియ్యం, సన్న బియ్యం కలిపి పంపిణీ చేయొద్దని సూచించారు. అలాంటి పనులు ఎక్కడైనా చేసినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని, సదరు రేషన్ షాపు డీలర్ లైసెన్స్ క్యాన్సల్ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. రేషన్ షాపులను తాసీల్దార్లు తప్పకుండా విజిట్ చేసి తనిఖీలు చేయాలన్నారు. అదేవిధంగా మరికొద్ది రోజుల్లో వరిధాన్యం కొనుగోలు ప్రారంభం కాబోతుందని దాన్ని కొనుగోలు కేంద్రాలను కూడా తాసీల్దార్లు సందర్శించి పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వనపర్తి టౌన్, ఏప్రిల్ 7 : వరి కోతలు ప్రారంభమైన అన్ని గ్రామ పంచాయతీలు, హ్యాబిటేషన్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రంలో తేమ యంత్రాలు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు, ధాన్యం శుభ్రం చేసే మిషన్లు లేదా ఫ్యాన్‌లు కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. కో–ఆపరేటివ్ అధికారి, డీఆర్డీవో , వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారి కొనుగోలు కేంద్రాలను సందర్శించి కనీస సదుపాయాలు ఉన్నాయా లేవా చూసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో దాదాపు 462కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రణాళికలు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో ఆత్మకూరు, కొత్తకోట, అమరచింత , మదనాపురంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు కేటాయించే విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లును తాసీల్దార్, సివిల్ సప్లయి అధికారులు సందర్శించి మిల్లు సామర్థ్యం, పనిచేస్తుందా లేదా అన్ని సదుపాయాలు ఉన్నాయా, బ్యాంకు డిపాజిట్ వంటి అన్ని చూశాక ధ్రువీకరణ అనంతరం మాత్రమే మిల్లుకు ధాన్యం కేటాయించాలని ఆదేశించారు. యాసంగిలో 148,596 ఎకరాల్లో వరిసాగు చేశారని, ఇందుకు గానూ 4.29లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని, ఇందులో స్థానిక అవసరాలు , నేరుగా మిల్లులకు అమ్ముకోవడం వంటివి పోను దాదాపు 2.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్నట్లు చెప్పారు. మిల్లులకు కేటాయింపు పోనూ మిగిలిన ధాన్యాన్ని గోదాంల్లో నిక్షిప్తం చేసేవిధంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సివిల్ సప్లయి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి విశ్వనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందనాయక్, డీఆర్డీవో ఉమాదేవి, మార్కెటింగ్ అధికారి స్వరణ్‌సింగ్, కో–ఆపరేటివ్ అధికారి బి.రాణి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

రాజేంద్ర గౌడ్(ఫైల్)

వీపనగండ్ల, ఏప్రిల్7 : కిరాయి నిమిత్తం బొలేరో వాహనంలో మామిడి కాయలను తీసుకొని హైదరాబాద్ మార్కెట్ వెళ్లి .. తిరుగుప్రయాణంలో డీసీఎంకు ఢీకొని డ్రైవర్ మృతిచెందిన ఘటన సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకున్నది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు.. మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన మాచర్ల రాజేంద్రగౌడ్(36) ఆదివారం సాయంత్రం తన స్వగ్రామం నుంచి మామిడి కాయలను బొలేరో వాహనంలో హైదరాబాద్ మార్కెట్‌కు తీసుకెళ్లాడు. తిరుగు ప్రయాణంలో ఔటర్ రింగు రోడ్డు సమీపంలో వాహనాన్ని డీసీఎం ఢీకొట్టడంతో డ్రైవర్ తీవ్ర గాయాల పాలయ్యాడు. విషయం తెలుసుకున్న బంధువులు ప్రైవేట్ దవాఖానకు తరలించి చికిత్స నిర్వహిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మానవపాడు, ఏప్రిల్ 7: జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డుప్రమాదంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఎండీ ఇమ్రాన్ (24) గాయపడి చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున మృతి చెందాడు. ఎస్సై చంద్రకాంత్ తెలిపిన వివరాలిలా.. ఉత్తర ప్రదేశ్ నుంచి బెంగుళూరుకు బయలు దేరిన లారీ జల్లాపురం శివారులో ఉన్న తెలంగాణ చెక్‌పోస్ట్ వద్ద వాహనానికి సంబంధించిన పత్రాలను చూపించి తిరిగి లారీ ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు లారీ కింద పడ్డాడు. చికిత్స నిమిత్తం కర్నూలు దవఖానకు తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. మృతుడి చిన్నాన్న ఇక్బాల్ అహ్మద్ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.

టెక్నికల్ అసిస్టెంట్లు డీఆర్డీవోకు సరెండర్

మల్దకల్, ఏప్రిల్ 7 : మండల కేంద్రంలోని ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాల్లో కూలీలకు పని కల్పించడంలో అలసత్వం ప్రదర్శించినందుకు, అలాగే విధులపై నిర్లక్ష్య ధోరణి కారణంగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఇద్దరు టీఏలను సోమవారం జిల్లా కేంద్రంలోని డీఆర్‌డీవోకు సరెండర్ చేసినట్లు ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి తెలిపారు. ఇద్దరు టీఏలలో అనూషా, ఇబ్రహీంలను సరెండర్ చేశామన్నారు. అలాగే ఇద్దరు కూడా ఫీల్డ్‌కు వెళ్లకుండా మండల కేంద్రంలో అధికారులు నిర్వహించే సమావేశాలకు హాజరు కాకపోవడంతో సరెండర్ చేశామన్నారు.

ఉరేసుకొని వివాహిత మృతి

గద్వాల అర్బన్, ఏప్రిల్ 7 : కుటుంబ సమస్యల సమస్యల వల్ల ఓ వివాహిత ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సోమవారం చోటు చేసుకున్నది. గద్వాల టౌన్ ఎస్సై కల్యాణ్ రావు కథనం మేరకు.. వరంగల్ జిల్లాకు చెందిన సుజాత(32) తన భర్త ఉద్యోగ నిమిత్తం జిల్లాలోని కొత్త హౌసింగ్ బోర్డు కాలనీలోని ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో సుజాత తన భర్తతో కుటుంబ సమస్యలపై ఘర్షణ పడటంతో భర్త లేని సమయం చూసి ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య పాల్పడింది. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సైపేర్కొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు నాయుడు

అల్వాల్‌పాడ్‌లోని వైద్య పరీక్షలు చేయించుకుంటున్న బాసు హన్మంతునాయుడు

ధరూరు, ఏప్రిల్ 7 : ఆరోగ్యమే మహాభాగ్యమని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు నాయుడు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అల్వాల్‌పాడులో ప్రజలకు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జీలు వెంకటేశ్‌నాయుడు, అబ్రహంలతో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రతాప్, రాము నాయుడు, వెంకటేశ్ నాయుడు, రామకృష్ణ, దామోదర్, తిరుమలేశ్, మద్దిలేటి, మునిమౌర్య, రవీందర్, వెంకటేశ్, జనార్దన్, నర్సింహ, మహేశ్వర్‌రెడ్డి, ఖాదర్‌పాషా, భీమేశ్వరరెడ్డి, గోవింద్, కామేశ్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

వనపర్తి టౌన్, ఏప్రిల్ 7: వనపర్తి మండలంలోని చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రార్థన సమయంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు బాష ఉపాధ్యాయుడు బూరోజు గిరి రాజాచారి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గుప్తాం, సంజీవయ్య, సిద్దు రవి తదితరులు ఉన్నారు.

ప్రతిఒక్కరికీ ఆరోగ్యంపై అవగాహన ఉండాలి

గద్వాలటౌన్, ఏప్రిల్ 7 : ప్రతిఒక్కరికీ తమ ఆరోగ్యంపై అవగాహన ఉండాలని జిల్లా మెడికల్ ఆఫీసర్ తేజశ్రీ అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాకేంద్రంలోని ఎంఏఎల్‌డీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కలందర్‌బాషా, వైస్ ప్రిన్సిపాల్ చంద్రమోహన్, అధ్యాపకులు సురేందర్‌రెడ్డి,సత్యన్న, హరినాథ్, ఎల్లస్వామి, నందిని పాల్గొన్నారు.

విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 7: విద్యార్థులు తమ జీవితంలో ఆరోగ్య శ్రేయస్సుపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ బాలికల కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ నర్సింగ్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ప్రభుత్వ వైద్యసిబ్బంది, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లు రాజేంద్రకుమార్, అహ్మద్, కలామ్‌పాషా, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

గట్టు పీహెచ్‌సీలో ..

గట్టు, ఏప్రిల్ 7 : భవిష్య భారత్ ఎల్‌టీఐ మైండ్ ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టి కాహారం, రోగులకు బ్రెడ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఫౌండేషన్ డీపీఎం ఆనంద్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది సోమశేఖర్, విజయలక్ష్మి, ప్రోగ్రాం సపోర్ట్ ఆఫీసర్ ముని, సీవో హాలీంపాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

అమరచింత, ఏప్రిల్ 7: దేశ వ్యాప్తంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ నాయకులు రాజు, మండల కార్యదర్శి రాజన్న, పట్టణ కార్యదర్శి సామేల్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఈనెల 8న పీఎం మోదీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై చేపడుతున్న నిరసన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కుర్మన్న, ప్రేమరత్నం, భక్తి ఉన్నారు.

పెండింగ్ పనులను పూర్తి

మదనాపురం, ఏప్రిల్ 7 : మండలంలోని అజ్జకొల్లు హనుమాన్‌నగర్ కాలనీలో విద్యుత్ స్తంభం ఒరిగి ప్రమాదభరితంగా మారడంతో విద్యుత్ అధికారులు నూతన స్తంభాన్ని ఏర్పాటు చేశారు. అయితే నూతన స్థంభానికి లైన్ మార్చలేదు. అయితే గ్రామానికి చెందిన కొందరు యువకులు విద్యుత్ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని కోరగా, సానుకూలంగా స్పందించిన అధికారులు సోమవారం నూతన స్తంభానికి విద్యుత్ లైన్ మార్చారు. విద్యుత్ సమస్యకు పరిష్కారం చూపిన యువకులు కావలి అశోక్, మహేష్, లక్ష్మణ్, బాలకృష్ణ లను కాలనీవాసులు అభినందించారు.

యువకుడి కిడ్నాప్ కేసులో నలుగురి అరెస్టు

అమరచింత, ఏప్రిల్ 7: ఆత్మకూర్ పట్టణంలోని వెంకటేశ్‌ను రెండు రోజుల కిందట డబ్బులు ఇవ్వాలని అర్ధరాత్రి ఇంటిపై దాడి చేసి కిడ్నాప్ చేయగా భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు సోమవారం నలుగురిని ఆదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పర్చగా.. జడ్జి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించామని ఆత్మకూర్ సీఐ శివకుమార్, ఎస్సై నరేందర్ వెల్లడించారు. వివరాలిలా.. పట్టణంలోని వడ్డే వీధిలో నివాసం ఉంటున్న ఎరుకలి వెంకటేశ్ నాలుగేండ్ల కిందట కుటుంబ అవసరాల నిమిత్తం ఒక వ్యక్తి వద్ద అప్పు చేయగా.. జామీనుగా ఉన్న వెంకటేశ్‌ను ఈనెల 3న అర్ధరాత్రి ఇంటిపై దాడిచేసి నల్గొండ జిల్లా నాగర్జునసాగర్ చెందిన చిన్న గంగన్న, జగనాథం, అంజమ్మ, గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు దాడిచేసి కారులో ఎతుకెళ్లారు. భార్య ఫిర్యాదు బేరకు పోలీసులు కేసునమోదుచేసి అరెస్టుచేసి, కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ, ఎస్సై తెలిపారు. సిబ్బంది గుప్తా, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

ఎడ్ల బండ్ల గిరక పోటీలు

ఎడ్లబండ్ల గిరక పోటీలను నిర్వహిస్తున్న దృశ్యం

అయిజ రూరల్, ఏప్రిల్7: శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని యాపదిన్నెలో ఎడ్ల బండ్ల గిరక పోటీలను సోమవారం హోరాహోరీగా నిర్వహించారు. అనంతరం గెలుపొందిన ఎడ్ల జత యజమానులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, మద్దిలేటి, రంగన్న, తిరుమల్ రెడ్డి, యుగంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

భవిత సెంటర్ల సామగ్రి కొనుగోళ్లలో మారిన నిబంధనలు

- ఆ షాపులోనే కొనాలని డీఈవో ఆదేశాలు

వనపర్తి, ఏప్రిల్ 7(నమస్తే తెలంగాణ) : జిల్లాలోని భవిత సెంటర్లకు సామగ్రి కొనుగోళ్లు చేయాలని ఇటీవల డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి విద్యాశాఖకు ఆదేశాలు వచ్చాయి. జిల్లాలో వనపర్తి, కొత్తకోట, ఖిల్లాఘణపురం మండలాల్లో మూడు భవిత సెంటర్లున్నాయి. ఈ సెంటర్లలో బుద్ధిమాంద్యం ఉన్న పిల్లలు, మానసిక దివ్యాంగులకు విద్యాబుద్ధులు నేర్పిస్తారు. వీరి కోసం ప్రత్యేకంగా కొంత సామగ్రిని కొనుగోలు చేయాలని ప్రతి సెంటర్‌కు రూ.2 లక్షలను ప్రభుత్వం మంజూరు చేయగా, జిల్లాకు రూ.6 లక్షల నిధులు వచ్చాయి. ఇందుకోసం మండల్ పర్చేజీ కమిటీ(ఎంపీసీ) ఏర్పాటు చేసుకొని చర్చించి 150 రకాల సామగ్ర